AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: sp.tg@ssssoindia.org

**Cir.No.15/2025/SP/TS** **Date: 21-08-2025**

# రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలు-2025

## (తేది: 10-09-2025న బుధవారము)

ఆత్మీయ జిల్లా/ కార్య నిర్వాహక అధ్యక్షులకు,

ప్రేమపూర్వక సాయిరాం.

స్వామివారి శతవర్ష జన్మదిన వేడుకలలో అనేక కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహిస్తున్న మీకందరికీ స్వామివారు మరింత శక్తినివ్వాలని ఆకాంక్షిస్తూ, ప్రతి సంవత్సరం మాదిరి రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీలు ఈ ప్రత్యేక సందర్భంలో మరింత ఉత్సాహంతో నిర్వహించాలని సంకల్పించడమైనది.

స్వామివారి దయతో, 100 వ జన్మదినోత్సవ శుభ సందర్భంలో రాష్ట్ర వ్యాప్తంగా కనీసం 5 లక్షల మంది విద్యార్థులు వ్యాసరచన పోటీలలో పాల్గొనేలా చేసి, అందరం కలసి ఈ పూజా పుష్పమును స్వామివారి పాదాల చెంత సమర్పిద్దాం.

ఈ సంవత్సరం వ్యాసరచన పోటీలను బుధవారం, 10 సెప్టెంబర్ 2025 నాడు అన్ని విద్యాసంస్థలలో నిర్వహించాలని నిర్ణయించగానే, రాష్ట్ర ప్రభుత్వము తరపున వెంటనే ఉత్తర్వులు వెలువడడం ఈ కార్యక్రమం మీద స్వామివారి కరుణకు నిదర్శనంగా భావిస్తున్నాము.

జిల్లా అధ్యక్షులు / సమితి కన్వీనర్లు వ్యాసరచన పోటీల నిర్వహణలో ప్రముఖ పాత్ర వహించిననూ, అన్ని విభాగముల సమన్వయ కర్తలు, ఆక్టివ్ సేవాదళ్ సభ్యులు అందరం కలసి ఐకమత్యంతో (UNITY), కార్యక్రమ సఫలతకు స్వామివారిని ప్రార్థిస్తూ (PURITY) పాల్గొన్నప్పుడు స్వామివారి అనుగ్రహముతో (DIVINITY) 5 లక్షల మంది విద్యార్థులు పాల్గొనేలా చేయడం సులభతరం అవుతుంది.

**వివరములు: (I)**

**10 సెప్టెంబర్ 2025, బుధవారం, ఉదయం 11 గంటల నుండి 11:45 నిమిషాల వరకు**

**a)** పాఠశాల స్థాయి అనగా (8, 9, 10 తరగతుల విద్యార్థిని, విద్యార్థులకు)

**b)** అంశం: **Gratitude unlocks the fullness of life** ( కృతజ్ఞత - పరిపూర్ణ జీవితమునకు మార్గం )

**వివరములు: (II)**

**a)** కళాశాల విద్యార్థులకు ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు)

**b)** అంశం: **Our future depends on what we do in the present** ( వర్తమానంలో మన నడవడి, మన భవిష్యత్తును నిర్ణయిస్తుంది )

1. రాష్ట్ర విద్యాశాఖ అధికారులు ఇచ్చిన ఉత్తర్వుల ఆధారంగా జిల్లా విద్యాశాఖాధికారి (DEO) గారి ద్వారా జిల్లాలో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలకు ఉత్తర్వులు వెంటనే ఇప్పించు బాధ్యత జిల్లా అధ్యక్షులు తీసుకోవలెను.
2. ప్రత్యేక ఉత్తర్వులు ఇవ్వలేకపోయినా జిల్లాలలో DEO గారి endorsement తీసుకుని, అన్ని విద్యా సంస్థలకు వెంటనే సమితి కన్వీనర్లు వెళ్లి గత కొన్ని సంవత్సరాలుగా మానవతా విలువలతో కూడిన అంశములపై వ్యాసరచన పోటీల నిర్వహణ పిల్లలపై ఎట్టి సత్ప్రభావం చూపిందో వివరించి, విద్యార్థులు గణనీయమైన సంఖ్యలో పాల్గొనేలా ప్రోత్సహించవలెను.
3. ప్రతి విద్యాసంస్థకు కనీసం రెండు మార్లు ముందుగా వెళ్లి, ఉపాధ్యాయులను, అధ్యాపకులను, విద్యార్థులను సంసిద్ధులుగా చేయవలెను. ప్రతి పాఠశాల / కళాశాలకు ఒక ప్రతినిధిని సమితి నుండి నియమించవలెను. వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో మాత్రమే విద్యార్థులు వ్రాయునట్లు చూడవలెను.
4. వ్యాసరచన పోటీల గురించి విద్యాసంస్థలకు వివరించుటకు సమితి కన్వీనరుకు విద్యా విభాగము వారితో పాటు యువజన విభాగం, ఆధ్యాత్మిక విభాగము, మహిళా విభాగం వారందరూ సహకరించవలెను.
5. భగవానుని 100 వ జన్మ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనేల ప్రోత్సహించుటకు అన్ని విభాగములలోని ఆక్టివ్ సభ్యులు ఈ కార్యక్రమ నిర్వహణలో తమ సమయాన్ని సేవా భావముతో వెచ్చించవలెను.
6. పరీక్ష నిర్వహణకు ముందుగా తేదీలు, నిర్వహణ వివరాలు తెలియపరచడానికి మరియు పరీక్ష నిర్వహణ రోజున ఇట్టి సేవాదళ్ సభ్యుల అవసరం ఎక్కువ సంఖ్యలో ఉంటుందని కన్వీనర్ గారు ముందే ప్రణాళిక సిద్ధం చేసుకోవలెను.

7. పేపర్లను శ్రీ సత్యసాయి సేవా సంస్థల నుండి సంబంధిత నిష్ణాతులు మూల్యాంకణము చేయుదురని విద్యాసంస్థలకు తెలియపరచవలెను.
8. సెప్టెంబర్ 10 వ తేదీన పరీక్ష నిర్వహణ అనంతరం, జిల్లాలోని అన్ని పత్రములు జిల్లా కేంద్రమునకు లేదా అనుకూలంగాఉన్న సమితికేంద్రానికి సెప్టెంబర్ 15 సోమవారం లోపు చేర్చవలెను.
9. సెప్టెంబర్ 21 వ తేదీ, ఆదివారం నాడు అన్ని సమితిల నుండి వ్యాసరచన పత్రములు మూల్యాంకణము చేయుటకు అర్హులైన సమితి సభ్యులు (టీచర్లు, విద్యావంతులు, విద్యాధికులు....etc ) జిల్లా కేంద్రానికి వెళ్లి ఆ రోజు సమితి స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థులను ఎంపిక చేయవలెను.
10. తదనంతరం అదే రోజు అక్కడే జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థులను ఎంపిక చేయవలెను.
11. పరీక్ష పత్రములమీద మార్కులు వేయకూడదు. ప్రక్కనే ఒక తెల్ల కాగితం మీద మార్కులు వేసుకోవలెను. ఎందుకనగా సమితిలో ప్రథమ స్థానంలో నిలిచిన వ్యాసరచన పత్రము జిల్లాకు, తదుపరి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిన పత్రము రాష్ట్రస్థాయికి పంపబడుతుంది. అనగా విద్యార్థి ఒకేసారి వ్యాసరచనలో పాల్గొంటాడు.
12. అన్ని జిల్లాల నుండి ప్రథమ స్థానము పొందిన పత్రములను 'శివం' ప్రాంగణమునకు సెప్టెంబర్ 30 వ తేదీ లోపు పంపించవలెను.
13. అక్టోబర్ 12 వ తేదీన శివం ప్రాంగణంలో రాష్ట్రస్థాయి పత్రములు మూల్యాంకణము చేయబడును.
14. రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులకు ప్రశాంతినిలయంలో నవంబరులో బంగారు పతకం అందించబడును.

ఇంకా ఏమైనా సందేహములు ఉన్నచో శ్రీ ఎస్.హరినాథ్ రెడ్డి (9618972567) లేదా శ్రీ రేగళ్ళ అనిల్ కుమార్ (9440063645) లను సంప్రదించగలరు.

ప్రేమతో,
సదా సాయి సేవలో,

P. Venkat Rao

పి.వెంకట్రావు